హర్ ఘర్ తిరంగా ర్యాలీ



శంషాబాద్: బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువతలో జాతీయ భావం పెంపొందించాలని, దేశ శ్రేయస్సు కోసం యువత పనిచేయాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచ దేశాలు భారత్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ ప్రేమ్‌రాజ్, తోకల శ్రీనివాస్‌రెడ్డి, బుక్క గోపాల్, మల్లేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జెండా ఎగరవేయాలి



జెండాలను పంపిణీ చేస్తున్న నాయకులు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్‌లో ఎస్సీ మోర్చా నాయకులు రవీందర్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ హాజరై ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతకాన్ని ఎగరవేసి పండుగ జరుపుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి పసుపుల సందీప్ ముదిరాజ్, ఎస్సీ మోర్చా డివిజన్ ప్రెసిడెంట్ టి.మల్లేష్, కిరణ్, రవీందర్, వేణు, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యం



వారోత్సవంలో మాట్లాడుతున్న డాక్టర్ షరీఫ్ ఉద్దీన్

బండ్లగూడ: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బస్తీ దవాఖానాలో తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ షరీఫ్ ఉద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లిపాలు తాగడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతారని, ఆరు నెలలు దాటిన తరువాత బిడ్డకు అనుబంధ పోషకాహారం మొదలు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నాగలక్ష్మి, షాలిని, లలిత, రాజేశ్వరి, సరస్వతి, ఏఎన్‌ఎం నిర్మల, ఆశావర్కర్లు సరిత, స్వప్న, రజిని తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



రోడ్డు పనులను పరిశీలిస్తున్న కమిషనర్ తదితరులు

బండ్లగూడ: ఆర్‌అండ్‌బి రోడ్డు ప్రిస్టేజ్ విల్లా నుంచి వివేకానంద విగ్రహం వరకు బీటీ రోడ్డు పనులను బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యత తగ్గకుండా చూసుకోవాలని డిఈఈ, ఏఈలకు ఆదేశించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటికి మెరుగైన పరిష్కారాలు చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఈ యాదయ్య, ఏఈ రాజు, వర్క్ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

రాయదుర్గం: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దిష్టిబొమ్మను హెచ్‌సీయూ క్యాంపస్‌లో ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ మహిళా ప్రతినిధులు మాట్లాడుతూనిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ హెచ్‌సీయూ అధ్యక్షుడు బాలకృష్ణ, ప్రతినిధులు అంకిత, చవి, పల్లవి, నిధి పాల్గొన్నారు.

సెవెన్ టూంబ్స్‌లో క్లీన్ అండ్ గ్రీన్

గోల్కొండ: మెహిదీపట్నంలోని రక్షణ శాఖకు చెందిన బసంతర్ సెంటర్ ఆర్మీ జవాన్‌లు బుధవారం గోల్కొండ సమీపంలోని సెవన్ టూంబ్స్‌లో క్లీన్ అండ్ గ్రీన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్ కమాండ్ ఆఫీసర్‌తో కలిసి ఆర్మీ జవాన్‌లు సెవన్ టూంబ్స్‌లోని కుతుబ్‌షాహీ సమాధుల పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం వారు అక్కడ మొక్కలు నాటారు.

ముగ్గురి రిమాండ్.. ఒకరు పరార్

శంషాబాద్: మైనర్ బాలికను గర్భవతిని చేసి ఆపై అబార్షన్ చేయించిన నిందితుడినితో పాటు అతడికి సహకరించిన మరో ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్లు శంషాబాద్ ఏసీపీ శ్రీనివాస్ రావు తెలిపారు. జూకల్ గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి(30) పొలంలో ఎర్రకుంట తండాకు తల్లితో పాటు ఆమె కూతురు (13) పనులు చేసేవారు. ఎవ్వరూ లేని సమయంలో బాలికను లోబర్చుకుని కృష్ణారెడ్డి పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో బాలిక గర్భవతి అని తెలియడంతో విషయం ఎవ్వరికీ తెలియకుండా కొత్తూరులోని శ్రీనివాస క్లినిక్ పేరుమీద ఉన్న ఆయుర్వే వైద్యుడు డాక్టర్ రంజిత్‌తో అబార్షన్ చేయించాడు. ఈ విషయం తల్లిదండ్రులకు తెలియడంతో కృష్ణారెడ్డి వారికి డబ్బులు ఇచ్చి పంచాయతీ బయటికి రాకుండా వ్యవహరించేందుకు పయత్నించాడు. డబ్బులకు లొంగిపోకుండా బాధితురాలి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించడంతో కృష్ణారెడ్డితో పాటు అబార్షన్ వ్యవహారంలో అతడికి సహకరించిన అతడి తండ్రి గోపాల్‌రెడ్డి, సోదరుడు మహిపాల్‌రెడ్డితో పాటు వైద్యుడిపై కేసు నమోదు చేశారు. వైద్యుడు పరారీలో ఉండగా మిగతా ముగ్గురిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

గ్లోబల్ బయో ఇండియా సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న ముఖర్జీ



పాల్గొన్న శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, విద్యార్థులు

ఏజీవర్సిటీ: రాజేంద్రగనర్‌లోని నారమ్‌స్‌లో గ్లోబల్ బయో ఇండియా సదస్సును బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో వెంచర్ క్యాపిటలిస్ట్ విదేశి వ్యవస్థాపకుడు మిస్టర్ అభిముఖర్జీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థిరమైన పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో మట్టి విశ్లేషణ నిలువు వ్యవసాయ ఆవిష్కరణ కోసం సాంకేతికత కీలక పాత్రను వివరించారు. వ్యవసాయంలో నూతన రంగంలో సవాళ్లను ఎదుర్కోవడానికి, పురోగతిని సాధించడానికి ప్రభుత్వాలు, వ్యాపారాలు, ఆవిష్కరణల మధ్య సహకారం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఐఐఆర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ సతేంద్రకుమార్ మట్లాడుతూ.. ఆహార భద్రత, వ్యవసాయం బయోటెక్ వినియోగం, శాస్త్రవేత్తల సలహాలు, సూచనల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ బయోఫార్మా అధికారి డాక్టర్ చైతన్య మగర్, డాక్టర్ శైలేష్ కుమార్, సీఈఓ సెంథీల్ విద్యార్థులు, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి





సేవలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ శశాంక

రాజేంద్రనగర్: శివరాంపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ శశాంక ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మలేరియా, డెంగీ వంటి వ్యాధులు రాకుండా ఇంటింటి సర్వే నిర్వహించి కేసులు గుర్తించాలని, సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు అందుతున్న వైద్యం, మందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ రూమ్, ఫార్మసీ స్టోర్‌ను, డాక్టర్‌ల గదితో పాటు రోగులకు పరీక్షలు చేసే గదిని పరిశీలించారు. టెస్టులు నిర్వహించి వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీల్లో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వర రావు, తహసీల్దారు రాములు, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల్లో ఉంటూ సమస్యలు తెలుసుకోవాలి



మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, కార్తీక్‌రెడ్డిలతో బీఆర్‌ఎస్ నాయకులు

బండ్లగూడ: మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్‌ఎస్ పార్టీ కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, నాయకుడు నాగరాజులు బుధవారం సబితాఇంద్రారెడ్డితో పాటు యువనాయకుడు కార్తీక్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు, సలహాలు అందజేశారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా అడుగులు వేయాలన్నారు.

మొక్కలు నాటడం మన బాధ్యత



మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్

మణికొండ: మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు అంజలిగార్డన్స్‌లో కౌన్సిలర్ జ్యోతి మల్లేష్‌తో కలిసి బుధవారం మున్సిపల్ చైర్మన్ కె. నరేందర్ ముదిరాజ్ ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో మున్సిపాలిటీలో జనాభా తక్కువగా, వృక్షాలు ఎక్కువగా ఉండేవని, ప్రస్తుతం అది తారు, మారు అవుతుందని, కాలుష్యం సైతం విపరీతంగా పెరిగిపోతుందన్నారు. మున్సిపాలిటీ నుంచి 80వేలకు పైగా మొక్కలను ఇంటింటికి పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు కె. లక్ష్మీనారాయణ, పురుషోత్తం, కోఆప్షన్ సభ్యుడు తాజుద్దీన్, నాయకులు కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఖాజాగూడలో ఆర్టీసీ లాజిస్టిక్ సేవలు ప్రారంభం

రాయదుర్గం: గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ డిపో పరిధి ఖాజాగూడలో ఆర్టీసీ లాజిస్టిక్ కొరియర్ సేవలను బుధవారం ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని సంస్థ డిప్యూటీ సీటీఎం మధుసూదన్, ఏటీఎం నారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్టీసీ మార్కెటింగ్ బృందం శ్రావణ్, ప్రదీప్, విజేందర్‌రెడ్డి, రమేష్, జంబన్న, ఏజెంట్ సాహిత్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు మువ్వన్నెల శోభ



రాజేంద్రనగర్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలను అందంగా ముస్తాబు చేశారు. ఆర్డీఓ, తహసీల్దారు, జీహెచ్‌ఎంసీ, పోలీస్‌స్టేషన్, రిజిస్ట్రేషన్ తదితర కార్యాలయాన్నింటిని వివిధ రంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. జెండా రంగులతో రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయాన్ని చూడముచ్చటగా అలంకరించారు. గురువారం ఉదయం ఆయా కార్యాలయాల వద్ద జెండాలను ఎగరవేసేందుకు తగిన ఏర్పాట్లు చేశారు.

స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధం

మణికొండ: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఘనంగా వేడుకలను నిర్వహించుకునేందుకు అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాలనీ, అపార్ట్‌మెంట్, కుల, గ్రామ, యువజన, ట్రేడ్ యూనియన్లు సిద్ధం అయ్యాయి. మణికొండ, మున్సిపాలిటీ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్‌లు, సబ్ రిజిస్ట్రార్, ఆసుపత్రులు, రెవెన్యూ, జలమండలి కార్యాలయం, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్‌లు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, పార్కులలో జెండాలను ఎగరవేసేందుకు తగు ఏర్పాట్లను పూర్తి చేసుకున్నారు. ఈ నేపథ్యంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలను జెండాలతో అందంగా అలంకరించారు.

ర్యాగింగ్‌కు పాల్పడొద్దు



ర్యాలీని ప్రారంభించిన ఎంజీఐటీ ప్రిన్సిపల్

మణికొండ: మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ) కళాశాలలో ర్యాగింగ్‌కు, గుట్కా, తంబాకు, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ చేపట్టిన ర్యాలీని బుధవారం ప్రిన్సిపాల్ జి. చంద్రమోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ర్యాగింగ్ చేసి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, చెడు అలవాట్లతో జీవితాలు, ఆరోగ్యాలు పాడవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి.బాల్‌రెడ్డి, అధ్యాపకులు వెంకట్‌రెడ్డి, డాక్టర్ హరిలీల, వర్మ, సీహెచ్ శ్రీనివాస్‌లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటలు అందరికీ అవసరం

మణికొండ: మున్సిపాలిటీ క్రీడా ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కౌన్సిలర్ ఎల్.వందన నగేష్ ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ కాలనీ, హుడా కాలనీ, సీనియర్ సిటిజన్ అసోసియేషన్‌లు పలు క్రీడా పోటీలను నిర్వహించారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు రోజులో కొంత సమయం ఆటలు ఆడి ఆరోగ్యంగా ఉండాల్సిన అసవరం ఉందని, వారికి నచ్చిన క్రీడలు, వాకింగ్ చేసి ఆరోగ్యంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, బాల, బాలికలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభించిన కౌన్సిలర్

మహనీయుల విగ్రహాలు శుభ్రం చేసి..



పరిసరాలను శుభ్రపరుస్తున్న బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్

అత్తాపూర్: 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అత్తాపూర్ డివిజన్‌లో స్వతంత్ర సమర యోధుల విగ్రహాల శుభ్రత కార్యక్రమాన్ని అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు సాబాద విజయ్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడం మల్లారెడ్డి పాల్గొన్నారు. హైదర్‌గూడలోని మహాత్మగాంధీ, సుభాష్‌చంద్రబోస్, సర్దార్ వల్లాభాయ్‌పటేల్ విగ్రహాలు సందిముసలైగూడలోని భగత్‌సింగ్, ఛత్రపతి శివాజీ విగ్రహాలు కడిగి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా నారగూడం మల్లారెడ్డి మాట్లాడుతూ... కేంద్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఇది మూడవ సంవత్సరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మోంద్ర కొమురయ్య, జయానంద్‌రెడ్డి, సుల్గె వెంకటేష్, కైలా రవీందర్ రెడ్డి, సుల్గె ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం చెత్త సేకరించాలి



చెత్తసేకరణ పనులను పరిశీలిస్తున్న కమిషనర్

బండ్లగూడ: 17వ డివిజన్‌లోని ప్రశాంత్‌నగర్ కాలనీ, 22వ డివిజన్‌లోని మీడ్ సిటీ కాలనీలలో చెత్త సేకరణ పనులను బుధవారం మున్సిపల్ కమిషనర్ బి. శరత్‌చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెత్త సేకరణ కార్మికులు ప్రతి రోజు ప్రతి ఇంటికి వెళ్లి చెత్తను సేకరించాలన్నారు. ప్రజలు చెత్తను ఆటో కార్మికులకు అందించకపోతే సంబంధిత అధికారులు, సిబ్బంది తగు చర్యలు తీసుకోవడంతో పాటు వారికి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం లునెట్ట విల్లాస్ ఓనర్స్ ముచ్చువల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యులతో కలిసి డ్రైనేజీ, రోడ్డు సమస్యలను సందర్శించి పరిశీలించారు. త్వరలో డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, లునెట్ట విల్లా అసోసియేషన్ సభ్యులు, శానిటరీ జవాన్లు, సురేష్, నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు.

సెల్‌టవర్ ఏర్పాటు పనులు నిలిపివేయాలి



వినతిపత్రం అందజేస్తున్న డిప్యూటీ మేయర్, అసోసియేషన్ సభ్యులు

బండ్లగూడ: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శాంతినగర్ కాలనీ అరునోదయ నిలయం అపార్ట్‌మెంట్‌పై ఏర్పాటు చేస్తున్న సెల్‌టవర్ పనులను వెంటనే నిలిపి వేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డితో కలిసి కాలనీ వాసులు కమిషనర్ శరత్‌చంద్రను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో సెల్‌టవర్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా రేడియేషన్ విపరీతంగా పెరిగిపోయిందన్నారు. పనులను వెంటనే నిలిపి వేయించాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహేందర్‌రెడ్డి, నాగేష్, శ్రీనివాస్, కోటేశ్వర్‌రెడ్డి, దినేష్, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అధునాతన సాంకేతికతపై విద్యార్థులకు అవగాహన

గోల్కొండ: పాఠశాలల విద్యార్థుల కోసం తాము ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రైనోర్‌షిప్‌పై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించామని ఏఐసీ జీఎన్‌ఐటీఎస్ సీఈఓ డాక్టర్ శాశ్వత్‌పాటక్ అన్నారు. బుధవారం షేక్‌పేట్‌లోని జి.నారాయణమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రైనోర్‌షిప్‌పై ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత ప్రభుత్వంచే నిర్వహించబడుతుందన్నారు. అధునాతన సాంకేతిక విషయాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. అనంతరం జీఎన్‌ఐటీఎస్‌లోని వివిధ శాఖల హెచ్‌వోడీలతో కలిసి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు కళాశాలలోని ల్యాబ్‌లను సందర్శించారు.

నేటి మొక్కలే రేపటి వృక్షాలు

మణికొండ: చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ) కళాశాల ఆవరణలో బుధవారం వందలాది మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ సీవీ నరసింహులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు నాటే మొక్కలే రాబోయే రోజుల్లో వృక్షాలుగా మారుతాయని, చెట్లను మనం కాపాడితే అవి మనల్ని కాపాడతాయని అన్నారు. ప్రతి సంవత్సరం ప్రతి ఒక్కరు కనీసం రెండు మొక్కలను నాటాలన్నారు. ప్రతి విద్యార్థి ఇప్పటి నుంచి అమ్మపేరిట ఒక మొక్కను నాటి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌ఓ డాక్టర్ జీఎస్‌ఆర్ ప్రసాద్, శ్రీపాల శ్రీనివాస్, అధ్యాపకులు రాజేశ్వరి, ప్రొఫెసర్ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సీబీఐటీలో మొక్కలు నాటిన ప్రిన్సిపాల్, విద్యార్థులు